నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | అక్టోబర్ 22, 2023 | www.navatelangana.com

ప్రజాపతినిధులను అవమానపరిచిన మాట్లాడిన ఎంపీడీవోకు మెమో జారీ

నవతెలంగాణ- మునుగోడు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించుకునే మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలను విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను అవమానపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన మునుగోడు ఎంపీడీవో కు ఆర్ భాస్కర్ కు శనివారం జిల్లా సీఈవో మేము జారీ చేశారు . వివరాల్లోకి వెళితే ఈనెల 19న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మునగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్నను ఎంపీడీవో ఆర్ భాస్కర్ యు నాన్సెన్స్ గెట్ అవుట్ అన్నారు ఆగ్రహానికి గురైన స్థానిక జెడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణి ప్రజా ప్రతినిధులను అగౌరపరిచి మాట్లాడడం సరైనది కాదని ఎంపీడీవోను ప్రశ్నించడంతో అవసరమైతే నువ్వు కూడా బయటికి వెళ్లిపొమ్మని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీడీవో ఆర్ భాస్కర్ పై చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ నారబోయిన స్వరూపా రాణి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ మేరకు జిల్లా పరిషత్ సీఈవో శనివారం మునుగోడు ఎంపీడీవోకు మెమో జారీ చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల పరిధిలోని మర్రిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు కట్ట సిద్ధార్థ రెడ్డి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు.అనంతరం మాట్లాడుతూ రేపు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, నరేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అలుపెరగని పోరాటంతో విజయం



నవతెలంగాణ-మునుగోడు

తమిళనాడులోని వాచాతి గ్రామ ప్రజలపై అఘాయిత్యాలకు పాల్పడిన గ్యాంగ్ రేప్ నేరస్తులపై అక్కడి మహిళలు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు శనివారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశం అనంతరం విజయోత్స వేడుకను నిర్వహించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ నేరస్తులైన పోలీసులు, అటవిశాఖ, రెవెన్యూ అధికారులను మద్రాస్ హైకోర్టు శిక్షించిందన్నారు. అత్యాచార బాధితులకు 10 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని తెలిపారు. బాధితులైన ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కూడా కోర్టు ఆదేశించిందన్నారు. సంబంధిత కలెక్టర్ , ఎస్పీ , జిల్లా అటవీ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. తమిళనాడు ప్రభుత్వం వీరిపై తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందని వారి పోరాటానికి ప్రజా సంఘాలు జేజేలు అభినందనలు తెలిపాయని పేర్కొన్నారు. 1992 నుంచి 2011 వరకు ఏఐకేఎస్ , తమిళనాడు ట్రైబల్ అసోసియేషన్ , ఐద్వా , వ్యవసాయ కార్మిక సంఘం , సిపిఎం నాయకత్వంలో సుదీర్ఘ పోరాటం జరిగిందని తెలిపారు. ఈనెల 21న మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో వాచాతి విజయోత్సవాలను నిర్వహించాలని అన్ని ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మిర్యాల భరత్ , సిఐటియు జిల్లా నాయకులు , పగడాల కాంతయ్య , గోసుకొండ రాములు , ఎండి సిద్దిక్ ,బొడ్డుపల్లి యాదగిరి దొండ వెంకన్న , మల్లేష్ తదితరులు ఉన్నారు.

చండూరు : తమిళనాడులోని వాచాతి గ్రామ ప్రజలపై అఘాయిత్యాలకు పాల్పడిన గ్యాంగ్ రేపు నేరస్తులపై అక్కడి మహిళలు అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించారని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరస్తులైన పోలీసులు అడవిశాఖ రెవిన్యూ అధికారులను మద్రాస్ హైకోర్టు శిక్షించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బురుకల అంజయ్య, బురకల నగేష్, అంజి,స్వామి, యాదయ్య, సైదులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువుల పరిశీలన

- 150 కేసులకు సంబంధించి 4.85 కోట్లను రిలీజ్ చేసిన కమిటీ
- 10 లక్షల లోపు ఉంటే 24 గంటల్లో రిలీజ్
- కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్



జిల్లాలో పోలీస్, ఎఫ్ఎస్టి సర్వైలెన్స్ టీమ్‌ల ద్వారా తనిఖీల్లో తగిన ఆధారం లేకుండా అనుమానాస్పదంగా భావించి రూ.50 వేలకు మించి తీసుకు వెళుతున్న నగదు,ఇతర వస్తువులపై పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఈ నెల 12 నుండి జెడ్పీ కార్యాలయంలోపని చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేవంలో ఆయన మాట్లాడారు. జిల్లా స్థాయిలో పోలీస్, సర్వైలెన్స్ బృందాలు స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువుల విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చైర్మెన్‌గా ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలిస్తుందన్నారు. ఈ కమిటీలో జిల్లా ట్రెజరీ అధికారి సభ్యులుగా,జిల్లా సహకార అధికారి కన్వీనర్ గా కమిటీ ,జిల్లా పరిషత్ కార్యాలయంలో పని చేస్తుందన్నారు. పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వేలెన్స్ బృందాలు తనిఖీ లో సరైన ధృవ పత్రాలు ఆధారాలు లేకుండా ఎఫ్ఐఆర్ లేకుండా స్వాధీనం చేసుకున్న చేసి ట్రెజరీ లో డిపాజిట్ చేయనున్నట్టు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు సమావేశం జరిపి ఆధారాలు లేకుండా పట్టుబడిన నగదు,వస్తువుల స్వాధీనం పై పోలీస్ పంచనామా కాపీ,డాక్యుమెంట్ లు,ట్రెజరీ డిపాజిట్ రసీదు,పట్టుబడిన కేసులలో వ్యక్తులు సరైన ఆధారాలు సమర్పించిన కేసులలో 10 లక్షల లోపు వుంటే 24 గంటల లోపు రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు.10 లక్షల పై బడి నగదు,వస్తువులు స్వాధీనం చేసుకున్న కేసు లలో వాణిజ్య పన్నుల శాఖ,ఇన్ కమ్ టాక్స్ శాఖ కు సమాచారం అందించి క్లియరెన్స్ రాగానే విడుదల చేస్తుందని అన్నారు.

పట్టుబడిన నగదు రిలీజ్

ఇప్పటి వరకు జిల్లాలో ఈ నెల 12 నుంచి ఈ రోజు వరకు మొత్తం 179.కేసులలో పట్టుబడిన రూ.32 కోట్లా 93 లక్షలా 90 వేల 800కు సంబంధించి జిల్లా గ్రీవెన్స్ కమిటీ పరిశీలించి శనివారం వరకు 150 కేసులు క్లియర్ చేసి రూ.4 కోట్లా 85 లక్షలా 5 వేల 100 నగదు, వస్తువులు రిలీజ్ చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఇంకా 29 కేసులు పెండింగ్ లో ఉండగా ఈ రోజు పట్టుబడిన25 కేసులకు సంబంధించి రూ.26 లక్షలా 45 వేల 210 కమిటీ పరిశీలించి రిలీజ్ ఆర్డర్స్ పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. ఈ నెల 20 న చిట్యాలలో పట్టు బడిన 26 కోట్ల 98 లక్షల ఒక వెయ్యి రూ.950 విలువ గల బంగారం,వెండి జిల్లా గ్రీవెన్స్ కమిటీ వాణిజ్య శాఖ,ఇన్ కమ్ టాక్స్ శాఖలకు క్లియరెన్స్‌కు పంపగా వాణిజ్య శాఖ క్లియరెన్స్ ఇచ్చినట్లు,ఇన్ కమ్ టాక్స్ శాఖ నుంచి క్లియరెన్స్ రావాల్సి ఉందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే ఈ మొత్తం సీజ్ చేసి, డిపాజిట్ చేయడం జరుగుతుందని,ఎన్నికల కు సంబంధం లేదని సరైన ఆధారాలను చూపిస్తే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు నగదును తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్,జిల్లా సహకార అధికారి ఆర్. కిరణ్ కుమార్ కాంటాక్ట్ నెం. 9100115650, జెడ్పీచైర్మెన్ ప్రేమ్ కరణ్ రెడ్డి నెం 9849903266,జిల్లా ట్రెజరీ అధికారి రవి కుమార్ నంబర్ 7799934289 ను సంప్రదించాలని తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వివిధ అంశాలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై శనివారం రాష్ట్ర డీ.జీ.పీ అంజనీ కుమార్ యాదవ్‌తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు సీఈఓ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులను సత్వరమే పరిశీలిస్తూ, వెంటదివెంట ఎన్నికల సంఘానికి సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పంపించాలని సూచించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా జారీ చేయాల్సిన అనుమతుల విషయంలోనూ జాప్యానికి తావులేకుండా చూడాలని, ప్రతిరోజు ఎంసిఎంసికి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలనిసూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్, ఎస్పి.అపూర్వ రావు,అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పులిచర్లను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర



పులిచర్లను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఉమ్మడి జిల్లా ఎంఎల్ సీ కోటిరెడ్డి,జిల్లా అఖిల పక్ష నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డిఆధ్వర్యంలో శనివారం ఐటీ,మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్‌కు, వైద్య ఆరోగ్య శాఖమంత్రి హరీశ్‌రావుకు హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పులిచర్లను నూతన మండలం కేంద్రంగా ఏర్పాటు కోసం మండల సాధన సమితి ఆధ్వర్యంలో గతంలో రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టామన్నారు.అధికారులకు వినతిపత్రాలు కూడా అందజేశామన్నారు. కొత్తగా గుడిపల్లి, మండలం,పూల్య తండా, సంగారం గ్రామాలు కొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పాటుకూడా చేశారని,పులిచర్లను కూడా మండలం కేంద్రంగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి గజ్జెల లింగారెడ్డి, వాసుదేవుల సత్య నారాయణరెడ్డి, ఎంపీటీసీ పుల్లారెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ కోసం సైనికుల్లా పని చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి అన్నారు. శనివారం చింతపల్లి మండలం కిష్టరాయినపల్లి,పికే మల్లేపల్లి, సాయిరెడ్డి గూడెం,గ్రామాల్లో ఆపార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.అనంతరం కిష్టరాయినపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ భారీ మెజార్టీతో విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన తెలంగాణరాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు.దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీజెండా ఎగరడం ఖాయమని జోస్యంచెప్పారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, సీనియర్ నాయకులు ఉజ్జయిని కిషన్ రావు, మండల ప్రచారకార్యదర్శి వింజమూరి రవి,బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,మైనారిటీ అధ్యక్షులు చాంద్‌పాషా, నాయకులు ఈరటి మల్లేష్,రాటకొండ నరేంద్రప్రసాద్,పూల యాదయ్య,చింతకుంట్ల విజయ్,తదితరులు పాల్గొన్నారు.

ఐకాన్‌లో బ్రెయిన్ ట్యూమర్‌కు శస్త్ర చికిత్సలు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అరగంటలో లేచి కూర్చున్న పేషెంట్లు మైక్రోస్కోప్ ఆపరేషన్ లు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ కోడె శశాంక్ , డాక్టర్ రాజేశ్ తెలిపారు. శనివారం ఐకాన్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శస్త్ర చికిత్స విధానాన్ని, అందిస్తున్న సేవల వివరాలను వివరించారు. కాలానికి అనుగుణంగా అధునాతన పరికరాలతో అతి తక్కువ ఖర్చులతో పేదలకు మైక్రోస్కోపిక్ వైద్య చికిత్సలు నేడు నల్లగొండలోనూ అందుబాటులోకి వచ్చాయన్నారు. జిల్లా కేంద్రంలోని ఐకాన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఇటీవల జరిగిన మైక్రోస్కోపిక్ బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్సలు విజయవంతం కావటమే అందుకు ఉదాహరణ అని తెలిపారు. ఐకాన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఇద్దరు వ్యక్తులకు అతిక్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్సలను మైక్రోస్కోపీ పద్ధతిలో ఐకాన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు. క్రికెట్ బాల్ సైజు కణతి మెదడును లో ఉండి ఇబ్బంది పడుతున్న గడ్డి కొండారం గ్రామానికి చెందిన 30 సంవత్సరాల వయస్సు గల ఏ. శేఖర్, పుల్లెంల గ్రామానికి చెందిన 35 ఏండ్ల వయస్సు గల సంధ్యకు వైద్యులు ఒకేరోజు శస్త్ర చికిత్స చేసి కణతులను తొలగించి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఇద్దరు రోగులు కూడా అరగంటలోనే లేచి మాట్లాడటం విశేషమన్నారు. పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్సలు అందిస్తున్నామని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు..

పప్పుల కృష్ణయ్య సేవలు చిరస్మరణీయం

- డీఎంహెచ్ఓ డాక్టర్ అనిమల్ల కొండలరావు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



విద్యుత్ శాఖలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అకాల మరణం చెందిన పప్పుల కృష్ణయ్య సేవలు చిరస్మరణీయమని డీఎంహెచ్ఓ డాక్టర్ అనిమల్లా కొండలరావు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తెల్లమల్ల హసేన్ అన్నారు. పప్పుల కృష్ణయ్య సంస్మరణ సభ కార్యక్రమాన్ని శనివారంజిల్లా కేంద్రంలోని లయన్స్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యుత్ శాఖలో గత 30ఏండ్లుగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుండి చీఫ్ జనరల్ మేనేజర్ ఉన్నత స్థానానికి చేరుకొని తన వృత్తిని దైవంగా భావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో సామాజిక న్యాయ సాధన కోసం తన శాఖపరమైన సంబంధిత సేవలను నిబద్ధతగా, నిజాయితీగా మెరుగైన సేవలను అందించారన్నారు. పప్పుల కృష్ణయ్య సేవలు చిరస్మరణీయమని, వారి మరణం బడుగు, బలహీన వర్గాల వారికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభ లో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, నల్లగొండ జిల్లా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, డాక్టర్ టి.నర్సింగ్ రావు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు గోలి సైదులు, అద్దంకి రవీందర్, ప్రముఖ న్యాయవాదులు కట్టా దుర్గాప్రసాద్, మేడిపల్లి రవి, ఏడిండ్ల అశోక్, విశ్రాంత ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ బొల్లు సత్యనారాయణ, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వర్ రెడ్డి, బి. నరేందర్ రావు, 1104 విద్యుత్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి వెంకటయ్య, ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు వంగూరి యాదగిరి, పంచాయతి రాజ్ డివిజనల్ ఇంజనీర్ చెన్నకేశవులు , ప్రభుత్వ ఉపాధ్యాయులు తలారి దేవయ్య, పిట్టల బాలస్వామి , వెంకటయ్య , ఈద అంజయ్య , పాలిటెక్నిక్ లెక్చరర్ పిట్టల నరసింహ , శోభా రాణి , యాదయ్య ,కృష్ణయ్య సోదరుడు అసిస్టెంట్ డైరెక్టర్ , పప్పుల వెంకటేశం, మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్, కార్యదర్శి ఎడ్ల కళ్యాణ్, కృష్ణయ్య కుమారుడు ఐఏఎస్ భువన ప్రణీత్, లిఖిత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు నివాళులు

నవతెలంగాణ- త్రిపురారం

మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టిన పోలీస్ అమరవీరులకు శనివారం త్రిపురారం ఎస్సై కె వీరశేఖర్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో కలిసి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవూర: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని శనివారం పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అమరవీరులకు నివాళు లర్పించారు .ఈసందర్భంగా ఎస్ఐ అజ్మీర రమేష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్, ఆసిఫాబాద్ ప్రాంతం లో 1995 నుండి 14 మంది పోలీసులు వాళ్ళ ప్రాణాలు సమాజం కోసం శాంతి భద్రతల కోసం త్యాగం చేశారన్నారు. వారందరి సేవలు మరొక్కసారి స్మరించుకొని , వారి త్యాగాలను , గుర్తుకు చేసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ కొనసాగుతుందని తెలిపారు.



కాంగ్రెస్ పార్టీలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుల చేరిక



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులునకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో శనివారం తన క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బైరోజు మాదాచారి, బైరోజు సైదాచారి, గుంటోజు రవి, శ్రీనివాసచారి, మధు, ఇంద్రచారి, అరుణ్ కుమార్, మాదాచారి, సతీష్ చారి, రామలింగచారి, శ్రీనివాస్ చారి, విశ్వరూపచారి, వెంకటాచారి, శివశంకర్, అక్షయ్, బిక్షమాచారి, మచ్చ గిరి పార్టీలో చేరారు..., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ, వేముల సత్తయ్య, మట్టిపల్లి శ్రీను, జెనిగె కనకయ్య, బోడ శంకర్, మేడబోయిన రాంబాబు, దోసపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వి.వేమనరెడ్డి అన్నారు.శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరోనితండాలో పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లవుతున్నా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని,ఓటేసి గెలిపించాలని పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవల్లి మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు సర్పంచ్ ఇస్లావత్ రాకేష్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యానాయక్, ఖదీర్, బచ్చనబోయిన శ్రీనివాస్, కార్తీక్ పాల్గొన్నారు.

చిరుమర్తిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని పాలెం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవ రాజు, స్థానిక సర్పంచ్ ఏకుల కవిత విజయ్ , గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తేజ్ కుమార్, మండల కోఆప్షన్ ఖాసీం, మాజీ ఎంపీటీసీలు నాగెల్లి వెంకటయ్య,మాచర్ల స్వామి, జక్కు వెంకట్ రెడ్డి, దూదిమెట్ల సైదులు, కొండ భద్రయ్య, నోముల సైదులు, దేశోజు అంజయ్య, నోముల పాండు, నర్సింగ్ సైదులు, బెల్లి లక్ష్మయ్య, కల్లెపల్లి యాదగిరి, అలకుంట్ల ఎల్లయ్య, ఏర్పుల జానయ్య, చౌగోని వీరయ్య, బెల్లి వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో గాధగోని మహేష్ కలిమేర మహేష్ పాలడుగు మహేష్ గుంటోజు నరేందర్ గాదగోని వెంకన్న వేణు యార వెంకన్న తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో టీడీపీ పోటీ

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో టీడీపీ పోటీ చేస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటి అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజు, మండల అధ్యక్షుడు అంతటిరాములుగౌడ్, పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షులు పసుపులేటి క్రిష్టారెడ్డి , కేతెపల్లి మండల పార్టీ అధ్యక్షుడు దోనాల వెంకట్‌రెడ్డి, పట్టణ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు గాదగోని ఏడుకొండలు గౌడ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్‌లోని వాసవి మాత కనక పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో దసరా పండగ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత పూజ వేడుకల్లో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దసరా పండగకు దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలన్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బాలునాయక్‌ను, ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ జగన్‌నాయక్, ఖదీర్,సేవ,ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని కూడలిలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి శనివారం అమ్మవారు ఎరుపు రంగు వస్త్రధారణలో లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు బెల్లం పొంగలిని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అర్చకులు దూలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యతంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. గోధుమగడ్డ రాంరెడ్డి కుటుంబ సభ్యులు మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి పాల్గొన్నారు.

దైవచింతన కలిగి ఉండాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పు శ్రీశైలం, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు.శనివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత కు అభిషేకం చేసి యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పు శ్రీశైలం, గ్రామ సర్పంచ్ రాచకొండ రుద్రమదేవిప్రసాద్,ఎంపీటీసీ కుంభంశ్వేతా శ్రీశైలం, గ్రామశాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య, మాజీ సింగిల్ విండో చైర్మెన్ ఉప్పుశేఖర్. బుర్రియాదయ్య, ముద్దం శేఖర్. ముద్దం శివ, గ్రామ మాజీ సర్పంచ్ గౌనిజంగయ్య, గౌస్‌పాషా, కుర్మేటి భీమయ్య, కుర్మేటి బాజారు, ఖలీల్,అల్వాల సతీష్, కుంభం మహేష్, తౌటి రామకృష్ణ. గౌని శ్రీకాంత్, గజ్జ అనిల్, కుర్మేటి రామకృష్ణ. ముద్దంరామ్, బుర్రి బద్రి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయం ఖాయం

నవతెలంగాణ-చింతపల్లి



బీఆర్ఎస్ విజయం ఖాయమని ఆపార్టీ నాయకులు, దుర్గామాత దగ్గర నిత్య అన్నదాత వెంకట్‌రమణ అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఉమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, దేవరకొండ కిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు.తండాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అన్నదాత అల్వాల పెద్ద అంజయ్య, దుర్గామాత కమిటీ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ గోదాములు తెరిచే ఉంచాలి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



దసరా పండుగ సందర్భంగా జిల్లాలోని అన్ని గ్యాస్ ఏజెన్సి మూడు రోజులపాటు తెరిచే ఉంచాలని గ్యాస్ ఏజెన్సీల డీలర్లకు డీఎస్ఓ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం నల్లగొండ పట్టణంలోని శ్రీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్ భారత్ గ్యాస్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్ఓ మాట్లాడుతూ సింగిల్ సిలిండర్ ఉన్న వ్యక్తులు ఈ మూడు రోజుల్లో గ్యాస్ అవసరమున్నట్లయితే సంబంధిత ఏజెన్సీ నుండి సిలిండర్లు తీసుకోవచ్చని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
ఆదివారం | అక్టోబర్ 22, 2023 | www.navatelangana.com

నృసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనర్సింహస్వామి నిత్యకల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసా చార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనర్సిం హామూర్తి, ఆంజనేయచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి తీర్మానాలు అమలు చేయ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు,ఎంపీడీవో ఈదయ్య, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



మహిళలు, దేశాన్ని రక్షిద్దాం



- మహిళా రిజర్వేషన్ బిల్లును2024 ఎన్నికల్లోనే అమలు చేయాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట

మహిళలను, దేశాన్ని రక్షిద్దాం అనే నినాదంతో దేశ,రాష్ట్రవ్యాప్తంగా జీపు జాతాల ద్వారా మహిళల్లో చైతన్యం కల్పించామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం స్థానిక నల్లలాబావి సెంటర్‌లో బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా బిల్లు సత్వరమే అమలు కోసం బతకమ్మలు ఆడాలని ఐద్వా పిలుపునిచ్చిందన్నారు.దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలపై మునుపెన్నడూ లేని విధంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఏం మాట్లాడాలి,ఏం మాట్లాడకూడదు,ఏం తినాలి, ఏం తినకూడదు,ఏ బట్ట కట్టాలి, ఎంతమంది పిల్లల్ని కనాలి, అని బీజేపీ నాయకులు శాసిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తామని బీజేపీ ప్రభుత్వం చెబుతూ మహిళలను మోసం చేస్తుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తో సంబంధం లేకుండా 2024 ఎన్నికల్లోనే మహిళా బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, మహిళలు స్వప్న,వెంకటమ్మ,రాణి,కవిత,మంజుల, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన గుడిబండ సర్పంచ్

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో సుమారు 100 కుటుంబాలు ఇతర పార్టీలను వీడి కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అలివేలు మంగమ్మ, గ్రామానికి చెందిన కుక్కడపు నాగరాజు, హసన్ అలీ, సిద్దు, నాగిరెడ్డి,పులి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, పార సీతయ్య, మండలఅధ్యక్షుడు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, పెద్దబ్బాయి, ఈర్ల సీతారాంరెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ తోట శ్రీను, పాలూరి సత్యనారాయణ, కుక్కడపు సైదులు, బాగ్దాద్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కేంద్రానికి చేరిన ఈవీఎంలు

నవతెలంగాణ-తుంగతుర్తి

వచ్చే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు తుంగతుర్తికి చేరుకున్నాయి.నియోజకవర్గంలోని 9 మండలాలకు సంబంధించి 326 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు 326 ఈవీఎంలతోపాటు మరో అదనంగా 20శాతం పైగా ఈవీఎంలు తుంగతుర్తి చేరుకున్నట్టు అధికారులు తెలిపారు.చేరుకున్న ఈవీఎంలతో పాటు ఎన్నికల సామగ్రిని స్థానిక వ్యవసాయ మార్కెట్ గోదాములలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు.ఎన్నికలు పూర్తయిన తర్వాత ఈవీఎంలను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ గోదాములకు తరలిస్తామని అక్కడే కౌంటింగ్ జరుగుతుందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రతి ఒక్క రాజకీయ పార్టీ సహకారం అందించాలన్నారు. ఈ మేరకు వివిధ పార్టీల రాజకీయ నాయకుల సమక్షంలో అధికారులు ఈవీఎంలతో పాటు ఎన్నికల సామగ్రిని భద్రపరిచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి స్థానిక తహసీల్దార్ యాదగిరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, స్థానిక సీఐ బ్రహ్మ మురారితో పాటు ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ సిబ్బంది, అధికారులు, పోలీసులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు మోసం చేసిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-మేళ్లచెర్వు

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు మోసం చేసిన ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను కోరారు. శనివారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో చాలీ చాలని జీతాలతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు 36 రోజులు సమ్మె చేసినా ప్రభుత్వం ఇంత వరకు పట్టించుకోలేదని విమర్శించారు. సమ్మెకాలం జీతం ఇవ్వాలని అనేక గ్రామపంచాయతీలో కార్మికులకు జీతాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కార్మికుల సమస్యలపై సీఐటీయూ రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు.



తపాలా జీవితబీమా నగదు అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని ఎర్రపహడ్ గ్రామానికి చెందిన మెంచు లింగయ్య, పిల్లలమర్రి రాములమ్మ ల కుటుంబ సభ్యులకు తపాల బీమా నగదును సర్పంచ్ గుర్రం సత్యనారాయణ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్‌బీమా కడుతూ మృతి చెందిన వారికి క్లైమ్ చేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ గ్రామ పోస్టాఫీస్ తరపున మెంచు లింగయ్య కుటుంబానికి 1,21,000., పిల్లలమర్రి రాములమ్మ కుటుంబానికి రూ.72000 మృతుల కుటుంబసభ్యులకు అందజేశారు. ప్రవేట్ సంస్థలను నమ్మి మోసపోకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా పోస్టల్ శాఖలో బీమా చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపాలా కార్యాలయ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మారపంగ అశోక్, తపాలా సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల త్యాగఫలం

- సూర్యాపేట ఎస్పీరాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేనని, శాంతి భద్రతలు కాపాడుటలో పోలీసులు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే అక్టోబర్ 21 పురస్కరించుకుని శనివారం స్థానిక జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీరుల స్తూపం వద్ద గౌరవ వందనం చేసి పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు ఘటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు పౌరులు అధికారులు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు అందరూ భాగస్వామ్యమై అమరవీరులకు నివాళులు ఘటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఈరోజు నక్సలైట్ల ప్రభావం తగ్గడంలో, తగ్గించడంలో పోలీసుల వీరోచిత కృషి, పోలీసుల ప్రాణ త్యాగ ఫలితమేనని ఎస్పీ పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయంతో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని మునుముందు కూడా శాంతి భద్రతలను కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్క చేయక పనిచేస్తామని అన్నారు. గుండెలు పిండేసే సంఘటనను సైతం లెక్క చేయక అసాంఘిక శక్తులు తో పోరాడి కుటుంబాలను సైతం వదిలి వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. శాంతి భద్రతలను కాపాడటం కోసం పోలీసు సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తూ వారి జీవితాలను సైతం లెక్కచేయడం



లేదని, ప్రజలకు భద్రత భావం కల్పిస్తున్నారని ఎస్పీ అన్నారు. రాత్రి, పగలు, ఎండ, వాన లాంటి వాతావరణ పరిస్థితులను లెక్క చేయక ముందుకు సాగుతున్నారని కొనియాడారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారి సంక్షేమాలకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబ సభ్యులకు అమరుల త్యాగాల గుర్తుగా జ్ఞాపకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగభూషణం, డీఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ రామచందర్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్,సీఐలు రాజశేఖర్, అశోక్‌రెడ్డి, శివశంకర్, ఆర్ఐ నారాయణ రాజు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



అగ్ర కులాలను ఓడించాలి

- బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కులాలు ఏకమై అగ్ర కులాలను ఓడగొట్టాలని బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ పిలుపునిచ్చారు.ఆత్మకూరు(ఎస్) మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన బొల్లె సైదులు, స్వర్ణలత, ప్రసాద్‌తో పాటు మరో 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీఎస్పీలో చేరిన సందర్భంగా శనివారం స్థానిక పార్టీ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అగ్రకులాల నాయకుల బహుజనులను అణగదొక్కుతున్నారని, వారిని ఎదుర్కొనేందుకు పలువురు ముందుకొస్తున్నారని తెలిపారు.నవసమాజ స్థాపన కోసం బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నకిరేకంటి వెంకన్న, కౌన్సిలర్ వట్టె రేణుక,చాంద్‌పాషా,బద్దం అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షునిగా చెరుకుపల్లి సతీష్

నవతెలంగాణ-చివ్వెంల

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా దురాజ్‌పల్లి గ్రామానికి చెందిన చెరుకుపల్లి సతీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు భవనంలో జిల్లా ఇన్‌చార్జి తురుగంటి అంజయ్య, కో ఇన్‌చార్జి ములకలపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశంలో ఏకగ్రీవంగా చెరుకుపల్లి సతీష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు గుద్దటి ఎల్లన్న, జాతీయ సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు, పట్టణ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టల మల్లేష్, జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ్ కుమార్, ఎంఎస్పీ ఇన్‌చార్జి దైద వెంకన్న, పట్టణ అధ్యక్షులు బొజ్జ వెంకన్న, ఆత్మకూరు (ఎస్) మండల అధ్యక్షులు మేడి కృష్ణ, జిల్లా కార్యదర్శి కొండేటి గోపి, జిల్లా ప్రచార కార్యదర్శి మొలుగురిరాజు, ఆత్మకూరు మండల అధికార ప్రతినిధి మిర్యాల చిన్ని, మొండికత్తి జానకిరాములు, వలపట్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకూ వెళ్లండి..

బీఆర్ఎస్‌కు ఓటేయ్యాయలని అడగండి



- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి

నాయకులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్లి సంక్షేమాన్ని చాటిచెప్పాలని,బీఆర్ఎస్ ఓటు వేయాలని అడగాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పిలుపుపిచ్చారు.మండల కేంద్రమైన గరిడేపల్లిలో శనివారం జరిగిన బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమం కొనసాగాలంటే ప్రజలంతా మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.నాయకులు, కార్యకర్తలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా 40 రోజులు కష్టపడితే 5 ఏండ్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని గెలుపుకోసం ప్రతి ఓటరును కలవాలని కోరారు.బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని కోరారు. ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు ఉన్న కుటుంబంలో ఎవరైన చనిపోతే రైతుబీమా లాగా కేసీఆర్‌బీమా పథకం కింద రూ.5లక్షలు అందించడం జరుగుతుందనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మీ లాంటి పథకాలు, వృద్ధులకు పింఛన్లు అందించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. ప్రజలు ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓటు వేయాలని ఎవరో వచ్చి ఏదో అడిగారని కాకుండా నమ్మకంగా చేసే పార్టీకి, నిరతంతం ప్రజల మధ్య ఉండే నాయకునికి ఓటు వేయాలని కోరారు.ఎన్నికలు వచ్చినప్పుడు వచ్చే ఉత్తమ్ కావాలో. కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకునే సైదిరెడ్డి కావాలో నిర్ణయించుకోవాలన్నారు. 20 ఏండ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా చేసిన ఉత్తమ్ నియోజకవర్గంలో ఒక మార మూల గ్రామానికి డ్రైవర్ లేకుండా ఒంటరిగా దారి గుర్తుపట్టి రమ్మని ఆయన సవాల్ విసిరారు. ఉత్తమ్ ఏపార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఇటీవల బీఆర్ఎస్‌లోకి వస్తున్నట్టు జరిగిన ప్రచారం అందరికి తెలిసిందేనన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవక ముందు ఎమ్మెల్యేను కలవాలంటే ఒక బ్రోకర్ను వెంటబెట్టుకుని కలవాల్సి వచ్చేదన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఆసంప్రదాయానికి ముగింపు పలికి అందరికి అందుబాటులో ఉండే ప్రయత్నం చేశానని తెలిపారు. 20 ఏండ్లుగా చేయని అభివృద్ధిని నాలుగేండ్లలో చేసి చూపించానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి నేరేడుచర్ల వైస్ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షులు కృష్ణానాయక్, ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్ గౌడ్, వైస్ఎంపీపీ గుత్తికొండ ప్రమీల రమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కడియం వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కవంతుల పార్థసారథి, మార్కెట్ కమిటీ డైరక్టర్లు పెండెం వీరయ్య, అంజి, దస్తగిరి, పీఏసీఎస్ చైర్మెన్లు వీరంరెడ్డి శంభిరెడ్డి, ముప్పారపు రామయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి, మండల యూత్ అధ్యక్షుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.



అగ్రికల్చర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు అగ్రికల్చర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా గడ్డిపల్లి కేవీకేలో శిక్షణ పొందుతున్నారు. మోడల్ స్కూల్‌కు చెందిన దాదాపు 12 మంది విద్యార్థులు కేవీకే శాస్త్రవేత్తల సమక్షంలో ఇంటర్న్‌షిప్ కోర్సులో చేరారు. ఈ సందర్భంగా గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్, లక్ష్య కంపెనీ సీఈఓ కస్తూరి రేవతి, ఒకేషనల్ కోఆర్డినేటర్ స్వామి, ఒకేషనల్ ట్రైనర్ శ్రీను శనివారం ఇంటర్న్‌షిప్‌లో ఉన్న విద్యార్థులను కలిసి శిక్షణా కార్యక్రమాలు, వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల్లో ఉన్న వృత్తి నైపుణ్యాన్ని వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వృత్తి విద్యా కోర్సును అందుబాటులోకి తెచ్చామన్నారు.సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యా కోర్సులు చేయడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతోపాటు, నిజజీవిత అనుభవాలతో పాటు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందవచ్చని విద్యార్థులకు సూచించారు. ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాంకు అనుమతించినందుకు కేవీకే సీనియర్ శాస్త్రవేత్త లవకుమార్,హార్టికల్చర్ సైంటిస్ట్ నరేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-నూతనకల్

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ప్రమాదవ పొంచి ఉన్న సంఘటన మండలపరిధిలోని బిక్కుమల్లలో చోటు చేసుకుంది.గ్రామంలో నివాస గృహాల వద్ద రైస్‌మిల్లుకు పోయే దారిలో విద్యుత్ శాఖ వారు నిర్మించిన సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ వలయాలు లేకపోవడంతో పాటు ఎత్తు వైర్లు కూడా భూమిలో ఉన్నాయి.ఇది సామాన్యులు ,పిల్లలు అందుకున్న అంత ఎత్తులోనే ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని సంబంధిత జిల్లా అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మాన్ని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గణపవరం గ్రామంలో బాలెబోయిన గురవయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండా వీరకుమారి అధ్యక్షతన బతుకమ్మ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగు పూలతో గ్రామస్తులు బతుకమ్మలను తయారు చేసుకొని వాటి చుట్టూ ఆడి పాడారు. ఈ సందర్భంగా బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలను నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్: ఈనెల 22వ తేదీన బతకమ్మ పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ హై స్కూల్ నందు సాయంత్రం 6 గంటలకు నిర్వహించే బతుకమ్మ కార్యక్రమం లో భాగంగా అందంగా బతుకమ్మలను పేర్చుకొని వచ్చిన మహిళలకు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తెలియజేశారు ప్రథమ బహుమతిగా 10116 రూపాయలు మరియు చీరద్వితీయ బహుమతిగా 8166 రూపాయలు మరియు చీరతృతీయ బహుమతిగా 6116 రూపాయలు, చీర, చతుర్థి బహుమతిగా 4116 రూపాయలచీర, ఐదవ బహుమతిగా 2116 రూపాయల చీర,ఆరవ బహుమతిగా 1516 రూపాయలు చీర అదేవిధంగా బతుకమ్మలు పేర్చిన వారికి కన్సోలేషన్ బహుమతులు ఇస్తామన్నారు.



కోదాడలో...



కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూలూరి వెంకన్న శనివారం మృతి చెందారు.మృతుని మృతదేహాన్ని ఆ పార్టీ మండలఅధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి సందర్శించారు.పార్టీ జెండాను కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లిఅంజయ్య, జిల్లానాయకులు పచ్చిపాలవెంకన్న, తీగలమల్లారెడ్డి,యాస పుల్లారెడ్డి,రాజబహదూర్‌రెడ్డి, జటంగిగణేష్‌యాదవ్,మల్లయ్య,వెంకటరెడ్డి,కోటయ్య,వెంకటేష్ పాల్గొన్నారు.

బేతవోలు రామాలయం దేవాలయంలో చోరీ

నవతెలంగాణ-చిలుకూరు

మండల పరిధిలోని బేతవోలు గ్రామం లోని రామాలయ దేవాలయంలో ప్రతిరోజు లాగానే శనివారం ఉదయం కూడా పూజారి గుడికి వెళ్ళగా బయట గది తలుపులు తెరిచి చూడగానే లోన దేవాలయం గది తలుపులు తెరిసి ఉండడంతో చోరీకి గురైనట్లు పూజారి గమనించాడు.ఈ విషయాన్ని ఆలయ కమిటీ చైర్మెన్ కమిటీ వారికి దేవాలయ ఈవో మృత్యుంజయ శాస్త్రికి తెలిపారు.గది తాళాలు పగలగొట్టకుండా కటింగ్ చేసి పురాతన దేవాలయానికి సంబంధించిన స్వామివారి ఇత్తడితో చేసిన శేష వాహనం గరుడమంతుడి వాహనం హనుమంతుడి వాహనం 70 కేజీల ఇత్తడి చోరీకి గురైనట్లు తెలిపారు.విషయంపై చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సజావుగా ఎన్నికల నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సజావుగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజనా కుమార్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్ ప్రియాంక, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని 17వ వార్డులో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి షానపూడి రజిత శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తితో జరుపుకుంటున్నారన్నారు.ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్ అట్లూరి మంజుల, కమిటీ సభ్యులు బెల్లంకొండ శోభ, బెల్లంకొండ సంధ్య, బత్తిని ధనలక్ష్మి, కె.వెంకటరావమ్మ, బెల్లంకొండ మారెమ్మ, ఎరగని మంగ, బత్తిని శైలజ, ఏలూరి రత్న, కప్పల భవాని, భూపతి లక్ష్మీ, బెల్లంకొండ కవిత, పద్మదొంతగాని లక్ష్మీగుండా లక్ష్మీ, భూపతి వరలక్ష్మి,ఏలూరు భాగ్యలక్ష్మీ,భార్గవ్, దేవానందం, సాయి తదితరులు పాల్గొన్నారు.



భూక్యమాలుకు పరామర్శ

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మండలంలోని రెడ్డినాయక్ తండా లో చనిపోయిన భూక్యా సాలమ్మ, భూక్యా ఆక్సిడెంట్ లో తీవ్ర గాయాల పాలైన భూక్యా మాలు, గుగ్లోత్ లింగ్యా ,పచర్లబోడు తండాలో బానోతు లక్ష్మణ్, దారావత్ రాకేష్ లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పశ్చిమట్ల శివరాజ్ గౌడ్ పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాళ్ళందాస్ ఆదినారాయణ, ఆర్‌టీఐ జిల్లా ఛైర్మెన్ మహేష్ నాయక్, మండల నాయకులు కోట మహేందర్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఓరుగంటి ఆంజనేయులు, మోహన్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షులు పిట్టల రజిత, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, ఎస్టి సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-బొమ్మలరామారం



విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ట్రాన్స్ఫారం వల్ల ప్రమాదం పొంచి ఉన్న సంఘటన మండల మైసిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్నటువంటి ట్రాన్స్ఫారంకు రక్షణ వలయాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు.పశువులు అక్కడకు వెళ్లి ట్రాన్స్ఫారంకు తలుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దానితో పాటు సామాన్యులు ,పిల్లలు అందుకున్న అంత ఎత్తులోనే వుండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్ఫారాన్ని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం, తంగడపల్లి, లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం, లక్కారం గ్రామాల్లో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ చైతన్య యాత్రకు గ్రామగ్రామాన ప్రజలు కృష్ణారెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని విమర్శించారు. పేద ప్రజలకు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇండ్లు ఇవ్వలేని ప్రభుత్వం ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని డిమాండ్‌చేశారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేశారని, ప్రజలందరూ నిరంకుశ పాలనను అంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500కు గ్యాస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రేషన్‌కార్డు ఉన్న ప్రతి మహిళకు ప్రతి నెలకు రూ.2500, నాలుగువేల రూపాయల ఆసరా పింఛన్లు తదితర పథకాలను ఇవ్వనున్నట్టు తెలిపారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కొంతమంది కాంగ్రెస్‌పార్టీలో చేరారు. చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, బ్లాక్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నాయకులు పందుల రాజేశ్‌గౌడ్, ఎర్రగోని లింగస్వామి, కల్లెం దయాకర్‌రెడ్డి, బండమీది వెంకటేశ్, ముస్కు శ్యామ్‌సుందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, కేతరాజు అచ్చయ్య, కొమ్ము సుధ, ముప్పిడి కృష్ణచైతన్య, సుర్కంటి వెంకట్‌రెడ్డి, తొర్పునూరి ఈశ్వర్‌గౌడ్, రాందాసుగౌడ్, ఊదరి యాదయ్య, బొమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోదుల యాదగిరి, సుర్కంటి భగవంతరెడ్డి, దొనకొండ కృష్ణ, ఊదరి నర్సింహా, లందగిరి యాదయ్య, ఎర్ర శంకర్, పాశం శ్రీనివాస్, కృష్ణ, ఆకుల యాదిరెడ్డి, బద్రి బాలరాజు పాల్గొన్నారు.

సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత

నవతెలంగాణ-భువనగిరి రూరల్



జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కే జెండగే

సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను శనివారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఈవీఎం యంత్రాల గోడౌన్ నుండి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు పర్యవేక్షణలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు ప్రక్రియ నిర్వహించారు. రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివిప్యాట్లను పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ- రాజపేట



మండలంలోని కొండ్రెడ్డి చెరువు గ్రామంలో మాజీ సర్పంచ్ ఉప్పరి నరేష్ ఆధ్వర్యంలో సుమారు 180మంది ,వార్డు సభ్యులు ,మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, బుడిగ పెంటయ్య గౌడ్, సిలువేరు బాలరాజ్ గౌడ్, ఇంజన్ నరేష్, రంగ నరేష్ ,వీరేశం , మేడిశెట్టి సురేందర్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది బొమ్మ వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియామకమైన భువనగిరి పట్టణానికి చెందిన న్యాయవాది బొమ్మ వెంకటేశ్‌ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో శనివారం వారికి అభినందనలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. తమ నియామకానికి సహకరించిన తోటి న్యాయవాదులు అందరికీ వారు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బల కేశవరెడ్డి గోదా వెంకటేష్ ఐలయ్య నరేష్ ప్రసాద్ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్,బీజేపీలను ఓడించండి

నవతెలంగాణ-గుండాల

ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని,అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు.దేశంలో బీజేపీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అనేక భారాలు మోపారని అన్నారు.ఇలాంటి పార్టీలను జరగబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు.రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో వామపక్ష,ప్రజాతంత్ర,అభ్యుదయవాదులను గెలిపించి చట్టసభల్లోకి పంపించాలని కోరారు.

గడపగడపన కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ- బొమ్మలరామారం



మండల కేంద్రంలో రోజురోజుకు కాంగ్రెస్ ప్రచారం జోరు అందుకుంటుంది.శనివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపును కోరుతూ కాంగ్రెస్ నాయకులు గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.గ్రామంలోని బీసీ కాలనీలో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించింది.ఈ సందర్భంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది ఐలయ్య గెలుపులో మేము భాగస్వామ్యం అంటూ ప్రజలు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ ,ఎంపీటీసీ సభ్యురాలు మైలారం ఈదమ్మ యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బైసు రాజేష్ పైలట్, మండల సీనియర్ నాయకులు మర్రి భగవంత రెడ్డి ,మర్రి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బేతాళ శ్రీనివాసులు ,మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊట్ల నరసింహ ,బిర్లా యువసే మండల నాయకులు అందే మహేష్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో శనివారం మున్సిపాలిటీలోని 17వ వార్డుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు. మునుగోడు గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, చింతల మహిపాల్‌రెడ్డి, పస్తం గంగరాములు, భగవంతరెడ్డి, చిలివేరు మంగయ్య, పార్టీలో చేరిన వారు కల్లెట్ల నాగరాజు, సాగర్, రాణి, ఎమ్‌డి.సలీమ్, ఎస్‌కె.యూసుఫ్, ఎమ్‌డి.మహిమూద్, చాంద్‌పాషా, గోపి, ఈశ్వర్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవ తెలంగాణ- భువనగిరిరూరల్



మండలంలోని నందనం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాజీనామా చేసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో సర్పంచ్ కడమంచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మట్ట సంతోష్ గౌడ్,వట్టిపల్లి శివ,యాట ప్రసాద్,కొండాపురం బిక్షపతి,ములుగు నాగరాజు, పోచానం నరసింహ,కొండాపురం ప్రభాకర్,పొట్ట కిరణ్,ములుగు దుర్గాప్రసాద్,కల్లెం చంద్రయ్య,కొత్తపల్లి దుర్గాప్రసాద్, మట్ట వంశీ గౌడ్,మట్ట ధనుష్ గౌడ్,మట్ట అజయ్ గౌడ్,కొండాపురం ప్రభాకర్,కల్లెం మల్లేష్, ములుగు ప్రవీణ్ కుమార్, కొల్లూరు శ్రీకాంత్,కొండాపురం నవీన్, కడమంచి రామచందర్,ఆన్ రాసి శివ,కల్లెం చందు, కల్లెం కళ్యాణ్ చక్రవర్తి, కల్లెం అంజికృష్ణ, కల్లెం భరత్ కుమార్, కడమంచి దయాకర్, కడమంచి వరప్రసాద్,ఆన్ రాసి ఆంజనేయులు, ఊర కార్తీక్, ములుగు ఎల్లేష్, మొలుగు దుర్గాప్రసాద్,నాగెల్లి దానయ్యలు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ అబ్బగాని వెంకట్ గౌడ్,సర్పంచ్ కడమంచి ప్రభాకర్ ఉపసర్పంచ్ నాగెల్లి రమేష్,నాయకులు.. మట్ట ధనుంజయ్ గౌడ్,కొండాపురం శ్రీనివాస్,కొత్తపల్లి శ్రీనివాస్,కడమంచి శ్రీశైలం,మట్ట బాలకృష్ణ గౌడ్,మట్ట అర్జున్ గౌడ్ లు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఈ నెల 29,30 తేదీలలో హైదరాబాద్ లో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబొయిన మహేందర్ పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట మండల కేంద్రంలో రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. .ఈ సమావేశంలో ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు కంబాల వెంకటేష్,అనంతుల నర్సింహ్మశెట్టి మధు,సంగి అరవింద్,పేరబొయిన మహేష్,కోల హరీశ్,పి రాజేష్ పాల్గొన్నారు.

అన్నదానం కార్యక్రమం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 11వ వార్డు విద్యానగర్‌లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం రామకృష్ణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాత రామకృష్ణారెడ్డి దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేశ్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, పిల్లలమర్రి ధనుష్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, పవన్, ఎమ్‌డి.ఖాసీమ్, పృథ్వీ, జంగయ్యచారి, పోలోజు శ్రీలత పాల్గొన్నారు.

'బీర్ల ఐలయ్య గెలుపు ఖాయం'

ఆలేరు టౌన్ : వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీర్ల ఐలయ్య గెలుపు ఖాయమని ఆ పార్టీ పట్టణ మైనారిటీ సెల్ టౌన్ అధ్యక్షులు ఎండి. బాబా ధీమా వ్యక్తం చేశారు. శనివారం విలేకర్లతో మాట్లాడారు. తొమ్మిదేళ్ల పరిపాలన ఉన్న ఆలేరు అభివృద్ధి శూన్యమే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డు అధ్యక్షులు బొంతపల్లి.మధు కుమార్, కిష్టయ్య, అయిత. పుల్లయ్య పాల్గొన్నారు .

హోటల్‌ను ప్రారంభించిన కుంభం

వలిగొండ రూరల్ : మండలపరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన పరమేష్ టేకుల సోమారం ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన శ్రీ సాత్విక్ హోటల్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఏజెఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఎలిమినేటి జంగారెడ్డి లు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రమేష్ , సత్తిరెడ్డి, కిష్టయ్య, సంజీవ రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ నలుగురు అరెస్టు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



డిప్యూటీ కమిషనర్ ప్రొబేషనరీ ఎక్సైజ్ ఏ.శ్రీనివాస్ రెడ్డి నల్గొండ,నవీన్ కుమార్ ప్రొబేషనరీ ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యాదాద్రి భువనగిరి గారి ఆదేశాల మేరకు రామన్నపేట టీం ఆధ్వరంలో శనివారం చౌటుప్పల్ పరిసర ప్రాంతంలో ఎండు గంజాయి విక్రయిస్తున్నారని సమాచారంతో రైడ్ చేయడం చేశారు. చౌటుప్పల్ లో ఒక వ్యక్తి వాంకుడోతు మోహన్ జగన్ ను అనుమానంతో సంచరిస్తుండగా అతని పట్టుకొని తనిఖీ చేయగా అతని స్కూటీలో 1.5 గ్రాముల ఎండు గంజాయి దొరికింది.వాంకుడోతు మోహన్ ను విచారించగా బోదుల సంజీవ యాదయ్య 1.2 గ్రాముల ఎండు గంజాయి బైక్ మీద అమ్ముతూ దొరికాడు.ఇద్దరినీ పోలీసు వారు విచారించగా పంపర్తి సాయికుమార్,తెల్లెం సాయికుమార్,నడవటి విగ్నేష్ ల వద్ద కొనుగోలు చేసుకొని బతుకుదెరువు కోసం అమ్ముకుంటున్నామని తెలిపారు.పై ముగ్గురిని పోలీసు విచారణలో చతిస్గడ్ బార్డర్ వద్ద భూపాలపల్లిలో కొనుగోలు చేసుకుంటున్నామని తెలిపారు.పోలీసు వారు భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగా వీళ్ల వద్ద ఉన్న కార్లు,బైకులు, మొత్తం 3.2 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకొని, సీజ్ చేసి రామన్నపేట పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది.పై నలుగురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారని ప్రొబెషనరీ ఎక్సైజ్, రామన్నపేట ఇన్స్పెక్టర్ జి.నాగలత తెలిపారు.

గొంగిడి సునీత గెలుపొందాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మున్సిపల్ పరిధి లోని , ఒకటో వార్డు సంతోషిమాత దేవాలయంలో, 9వ వార్డు రెడ్డి గూడెం లోని పోచమ్మ గుడి లో, భరత్ నగర్ లో దుర్గామాత వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆలేరు శాసన సభ్యురాలు, గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి మూడోసారి గెలుపొంది మంత్రి పదవి చేపట్టాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.భారీ మెజార్టీ తో గెలుపొందాలని కోరుతూ, కౌన్సిలర్ మోర్తాల.సునీత రమణ రెడ్డి, దాసి. నాగలక్ష్మి సంతోష్, ఒకటో వార్డులో కటకం మల్లేశం, సంతోష్ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టారు.ఈ కార్యక్రమము లో పట్టణ అధ్యక్షులు, పుట్ట. మల్లేష్.ఆలేరు మున్సిపల్.వైస్ చైర్మన్ మోరిగడి. మాధవి వెంకటేష్, గ్రంధాలయ డైరెక్టర్ అడెపు. బాలస్వామి, 9వ వార్డు కౌన్సిలర్ మోర్థల సునీత రమణారెడ్డి, వార్డు అధ్యక్షులు గట్టు. రాజు, మోర్థాల .సంతోష్ రెడ్డి, మోర్తాల. భాస్కర్ రెడ్డి, క్రిష్టిపాటి. నరసింహారెడ్డి, వస్పరి. రవికుమార్, ఎండి.జమాల్, బొమ్మల. రాజు, లక్కి రెడ్డి సాంబి రెడ్డి, అలకుంట్ల స్వామి, మహమ్మద్ రఫీ, నరేందర్, సామరజమ్మ, మచ్చ ,సాయి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఎంపీపీ నారాయల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బస్వాపురం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య ,మాజీ సింగిల్ విండో చైర్మెన్ఎడ్ల సత్తి రెడ్డి ,వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవ రెడ్డి,ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు సామల వెంకటేష్ ,ఎమ్మెల్యే సోదరుడు పైళ్ల సత్యానారాయణ రెడ్డి, మండల నాయకులు అతికం లక్ష్మినారాయణ, ర్యాకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మర్రి వెంకటేష్, సర్పంచ్ కస్తూరి మంజులశ్రీశైలం, ఉప సర్పంచ్ మచ్చ కరుణతిరుపతి, బూత్ అధ్యక్షులు మచ్చ వెంకటేష్త, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ 2వ సెమిస్టర్ ఫలితాల్లో నవభారత్ ప్రభంజనం

నవతెలంగాణ-భువనగిరి

మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాల్లో భువనగిరిలోని శ్రీ నవభారత్ డిగ్రీ పిజి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు పీజీ కళాశాలల విద్యార్థులు నలుగురు పదికి పది ఎస్ జి పి ఏలు సాధించి యూనివర్సిటీ స్థాయి టాప్ వన్‌గా నిలిచారు. శనివారం స్థానిక కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ అభినందించి మాట్లాడుతూ బీకాం సి ఏ లో బండ శ్రీ వల్లిక, భూషమైన శివనందిని, హమీన్ సుమాయ, సబీనా మీద, పదికి పది సాధించినట్లు తెలిపారు, కండల్లోజు వెన్నెల 9.8,ఎల్ హారిక 9.8,,ను గురు సోనియా 9.8, ఆవుల ప్రశాంతిక 9.68, బర్మా అనూష 9.68, బత్తిని భార్గవి 9. 68, కావడి కృప 9.68 బి ఎస్ సి బి జెడ్ సి లో సాధించినట్లు తెలిపారు. 9.50 ఎస్ జి పి ఏ కు 31 మంది, 9 ఎస్ జి పి ఏ కు పైగా 75 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఫలితాలు రావడానికి కృషి చేసిన కళాశాల చైర్మెన్ డాక్టర్ వి సుకుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు.

అక్రమంగా మద్యం అమ్మిన 28 మంది పై కేసు నమోదు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మగా ఇప్పటి వరకు 28 కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ శాఖ సిఐ నాగిరెడ్డి శనివారం తెలిపారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగా, ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 28 కేసులు నమోదు చేసి 13 మందిని అరెస్టు చేసినట్టు 118 మందిని బైండోవర్ చేసినట్టు తెలిపారు. రూ.5లక్షలా 283 విలువగల 5296 లిటర్స్‌లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

దుస్తుల పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి పట్టణ 23వ వార్డులో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ లు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గోపె బాబు, బర్రె నరేందర్, భూషపాక రవి, మల్లేష్, బర్రె క్రాంతి, వద్దిగాల ప్రసాద్, బర్రె ప్రభాకర్, గుండె భాస్కర్, దాసరి మధు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిన బీజేపి అనుబంధ సభ్యులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం 21 వార్డుకు చెందిన ఏబీవీపీ మాజీ పట్టణ అధ్యక్షులు ఆకుల భవాని తో పాటు సుమారు 50 మంది బీజేపీ అనుబంధ సభ్యులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్రం నుండి వలసలు వెళ్లకుండా వ్యవసాయ రైతులకు రైతుబంధు, రైతు బీమా తో పాటు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు పంట పొలాలకు అందేటట్లు చేశామన్నారు.

ధాన్యం కొనుగోలుకు టోల్ ఫ్రీ నెంబర్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎలాంటి సమస్యలు వచ్చినా 7995120554 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని పౌర సరఫరాల జిల్లా మేనేజరు గోపీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, 312 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమయ్యిందని, రైస్ మిల్లర్లు తగినంత మంది హమలీలను ఏర్పాటు చేసుకొని ధాన్యం దిగుమతిలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా వివిధ శాఖల సమన్వయానికి గాను తాలు, తరుగు పేరుతో మిల్లర్ల నుండి ఎదురవుతున్న సమస్యలు రవాణా, గోనె సంచుల సరఫరా, ట్యాబ్ ఎంట్రీ, ధాన్యం చెల్లింపులు వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి జిల్లా పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో 7995120554 టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయబడిందని, ధాన్యం కొనుగోళ్లపై ఏ విధమైన సమస్యలు వచ్చినా ఈ టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ఆయన అట్టి ప్రకటనలో కోరారు.

ఇంద్రసేనారెడ్డికి సత్కారం

నవతెలంగాణ-రామన్నపేట

త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డి ని బీజేపి యాదాద్రి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బంధారువు లింగుస్వామి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దంతురి సత్తయ్య గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శానాగొండ మల్లికార్జున చారి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముగ్గు నరసింహ కలిసి శాల్వాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

రామన్నపేట: మండలంలోని అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించి, హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించాలని హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూడిద భిక్షం ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని ఎన్నారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై పక్షం రోజులు పూర్తికావస్తున్న ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో రైతులు, హమాలీ కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. ధాన్యం అంతా ఒకే సారి కాంటాలు వేస్తుండటంతో లారీలు, బార్దాన్ కొరత ఏర్పడిందన్నారు. హమాలీలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బొక్క మల్లారెడ్డి, పనకంటి రాములు, తోటకూరి జయమ్మ, జడల రాములు, నల్ల మోహన్ రెడ్డి, జెల్ల గౌరయ్య, సల్ల గిరి, కంబాలపల్లి రాములు, జడల రాములు, నరేష్, దేశపాక శ్రీను, గాదె ఇస్తారి, ఎర్ర సైదులు, బూషపాక నర్సింహ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

లండన్‌లో కాంగ్రెస్ ఆరునూరు కార్యక్రమం

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఆరు గ్యారెంటీ పథకాలు, నూరు గ్యారెంటీ సీట్ల లక్ష్యంతో ముందుకు కదులుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు, నూరు సీట్ల సాధన లక్ష్యంగా లండన్‌లో టీపీసీసీ ఎన్నారై సెల్ యూకే ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.అలాగే మునుగోడు నియోజకవర్గం విద్యార్థులు మునుగోడు టికెట్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డికి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిట్టురెడ్డి, అమర్‌రెడ్డి, రక్షితరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ చరిత్ర మర్చిపోయేలా చేసిన కుట్రలను, కుతంత్రాలను.. తెలంగాణ సమాజం తిప్పి కొట్టింది

- యానాల యాదగిరిరెడ్డి కృషి అభినందనీయం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ చరిత్ర సంస్కృతిని మరిచిపోయేలా చేసిన గత పాలకుల కుట్రలు, కుతంత్రాలను తెలంగాణ సమాజం ఎదురొడ్డి నిలిచి తిప్పి కొట్టిందని, అస్తిత్వం ఆత్మగౌరవం కోసం జీవితాలు త్యాగం చేసిన గొప్ప చరిత్ర తెలంగాణ సమాజానిదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ప్రముఖ రచయిత, గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు యానాల యాదగిరిరెడ్డి రచించిన 'సూర్యాపేట జిల్లా చరిత్ర సంస్కృతి' అనే పుస్తకాన్ని శనివారం స్థానిక సుధాబ్యాంక్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.పరాయి పాలన వీడి మన ప్రాంతం మన పాలన తెచ్చుకున్నాక తెలంగాణ ప్రభుత్వం సాహిత్యానికి పెద్ద పీట వేసిందని చెప్పారు. బానిసలుగా చూసే సమాజం నుంచి పోరాడి బానిస సంకెళ్లు తెంపి భారతీయులు స్వేచ్ఛ స్వతంత్రాలు పొందారని గుర్తు చేశారు. ఆయా కాలమాన పరిస్థితులను బట్టి గెలిచినవారు తమ చరిత్రను తాము గొప్పగా రాసుకుంటారని, వేల సంవత్సరాల చరిత్రను పరిశీలించినట్లయితే వ్యవసాయం ఉన్నచోటనే నాగరికత అభివృద్ధి చెందిందని, కాకతీయుల పాలన కంటే ముందుగానే నాగరిక సమాజం అద్వితీయంగా ఉందన్నారు.మానవీయ విలువలతో కూడిన మంచి సమాజం తయారుచేసిన మహానుభావులను మరువరాదని వివరించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా చైతన్యవంతమైన ప్రాంతమని ముఖ్యంగా సూర్యాపేట అనేక ఉద్యమాలకు పోరుగడ్డగా, సాహిత్య అభివృద్ధికి చైతన్యానికి పురిటిగడ్డగా పునాదులు వేసి నిలిచిందని వివరించారు.సూర్యాపేట ప్రాంతానికి ఉన్న గొప్ప చరిత్ర ప్రాంతం నుండి విశేష అనుభవం ఉన్న రచయిత యానాల యాదగిరిరెడ్డి అనేక పుస్తకాలు రచించడం అభినందనీయమని కొనియాడారు. పుస్తకాలు పత్రికలు సాహిత్యాన్ని చదవటం తగ్గిపోయిన నేటి కాలంలో సమాచార రంగం ఎన్ని కొత్త పుంతలు తొక్కినప్పటికీ , సామాజిక మాధ్యమాలు ఎన్ని వచ్చినప్పటికీ తిరిగి పుస్తకాలు పత్రికలు చదివే తరం తప్పక వస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. జిల్లా చరిత్ర సంస్కృతిని తెలిపే విలువైన సమాచారాన్ని అందజేసిన ఈ పుస్తకము ప్రతి పాఠశాల కళాశాల విద్యార్థులకు, పోటీ పరీక్షలకు వెళ్లే నిరుద్యోగ యువతకు, జిల్లా గురించి తెలుసుకోవాలని కుతూహలంగా ఉండే సాహితీ ప్రియులకు, ప్రతివారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా గ్రంథం మొదటి స్వీకర్త సుధా బ్యాంకు చైర్మెన్ సుధాకర్, పీవీసీ ఎండి మీలా మహదేవ్ స్వీకరించారు.ఆత్మీయ అతిథి, ప్రముఖ కవి సాహితీ ప్రియులు సుధాబ్యాంక్ ఎండి, సూర్యాపేట బ్రాండ్ అంబాసిడర్ పెద్దిరెడ్డి గణేష్ గ్రంథ సమీక్ష చేశారు. కార్యక్రమం సమన్వయకర్తగా కవి, పాత్రికేయులు డాక్టర్ బంటు కృష్ణ వ్యవహరించారు. రచయిత యానాల యాదగిరి రెడ్డిని మంత్రి జగదీష్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహితి అభిమానులు, కవులు, రచయితలు పోరెడ్డి మధుసూదన్‌రెడ్డి,పానుగోటి నిర్మల, బోనగిరి భాస్కర్,మల్లారెడ్డి, కవులు శీల అవిలేను, జి.వెంకటేశ్వర్లు, పోతుగంటి వీరాచారి, శ్రీనివాసచారి, కార్టూనిస్టులు, ఆర్టిస్టులు శిరం శెట్టి ఆనంద్,పల్లె మణిబాబు, సామాజిక సేవకులు ధైద వెంకన్న రెడ్డి హాస్టల్, సుధాబ్యాంక్ మిత్రులు పాల్గొన్నారు.

రాజ్యాంగం రిజర్వేషన్లు, దళితుల అభివృద్ధి కోసం పోరాడుదాం

- డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమం
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాజ్యాంగం రిజర్వేషన్లు, దళితుల అభివృద్ధి కోసం దళితుల డిక్లరేషన్ కోసం పోరాడుదామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య పిలుపునిచ్చారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్, డిహెచ్‌పీఎస్, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, బోలుగురి నరసింహ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం రిజర్వేషన్లు, దళితుల అభివృద్ధికోసం డెకరేషన్ కోసం డిసెంబర్4న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితులు, గిరిజనులు, మహిళలు,మైనార్టీ, వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు వారి దరి చేరలేదాని ఆవేదన చెందారు. తిరోగమన భావజాలం కలిగిన బీజేపీ నేతృతంలోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగ హక్కుల పైన దాడిని తీవ్రతరం చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి గుండెకాయ లాంటి ప్రజాస్వామ్యం, సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించారని ఆవేదన వ్యక్తంచేశారు. పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కుపాదం మోపుతుంది. రిజర్వేషన్లు సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నదనీ, భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నదన్నారు. జనాభా దామాషా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చుపెట్టే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎత్తివేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయకా తన ఇష్టానుసారంగా ఉపాధిని కల్పిస్తున్న ప్రైవేట్ రంగంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ చోలేటి ప్రభాకర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కారులు ఎత్తివేసి ప్రజా పంపిణీ వ్యవస్థను తీసివేయాలని కుట్ర పన్నుతున్నారని అభివృద్ధి పేరుతో అసైన్మెంట్ భూములను కిరాతకంగా లాక్కుంటున్నారని, అసైన్మెంట్ చట్టానికి, తూట్లు పొడుస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ భూముల అభివృద్ధితో పాటుగా 100 రోజుల పని కల్పన కోసం వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర వన్నుతున్నారన్నారు. ప్రజలంతా ఐక్యమై ప్రజా ఉద్యమాలను నిర్వహించాలని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ వెంకులు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జెవివి రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ ఊరి పక్క వెంకటయ్య, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాల పరిశరాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, ప్రముఖ దళిత నాయకుడు ఒంటెపాక యాదగిరి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టేలా శివకుమార్, గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, చాకలి ఐలమ్మ ట్రస్ట్ జిల్లా బాధ్యులు బొల్లెపల్లి మంజుల గౌడ్, గీత సంగం జిల్లా నాయకులు పబ్బు వీరస్వామి గౌడ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం, సన్నీ, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదే నరసింహ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, బొల్లు రవీందర్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లింగస్వామి, లూర్దు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బరిగెల వెంకటేష్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరవలేనిది

- జిల్లా కలెక్టర్ కర్ణన్
- కుటుంబ సభ్యుల పరామర్శ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్,జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు అమర వీరుల స్తూపం వద్ద పులామాల తో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలకు పరామర్శించి వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ కానిస్టేబుల్ నుండి ఐ.పి.యస్ వరకు విధి నిర్వహణలో తమ ప్రాణాలను పన్నంగా పెట్టి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలు మరవలేనివని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏటా విధి నిర్వహణలో ఎంతో మంది అమారులవుతున్నారని ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులతో పోరాడి 189 మది పోలీసులు అమరులైనారనీ తెలిపారు. ఎందరో పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వాహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదనిఅన్నారు. ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. పోలీసులు శాంతి భద్రత పరిరక్షణ లో నిత్యం పోరాటం చేస్తున్నారని, మన జిల్లా లో ఇప్పటి వరకు 15 మంది విధి నిర్వహణ అమరులైనారని అమరవీరులైన కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు.

31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు...

ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నేటి నుండి ఈ నెల 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పోలీస్ ఓపెన్ హౌస్,మెగా రక్తదాన శిబిరాలు,షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ బెటాలియన్ కమాండెంట్ ఎన్‌వి.సత్యశ్రీనివాస రావు,అడిషనల్ ఎస్పీ కె.హనుమంత రావు,జైల్ సూపరెంటెంట్ దేవ్ల, ఎస్‌బి డీఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి,డిసిఆర్బి. డిఎస్పీ సైదా నాయక్,సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు,సిఐ లు,ఆర్ఐలు ఎస్ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో వీరేశం గెలుపు

- దుబ్బాక నరసింహ రెడ్డి

నవతెలంగాణ- చిట్యాల



చిట్యాల మండలం నేరడ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్ రెడ్డి, దుబ్బాక అమరేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని శనివారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహించారు. ఈ ప్రచారాన్ని మెదటగా గ్రామంలో కంఠమహేశ్వర స్వామి వారిని దర్శించుకుని, అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు, దుబ్బాక సతీష్ రెడ్డి విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలోరాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చుట్టం చూపుగా వస్తున్నాడే తప్ప చేసేది ఏమి లేదని తెలిపారు. వీరేశం చేరికతోటి రెండిత బలం చేకూరిందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పై తీవ్రమైన వ్యతిరేకంగా ఉందని, ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో వీరేశం గెలువబోతున్నారని తెలిపారు. ఇదే ఉత్సాహంతోటి మనం కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.వేముల వీరేశం మాట్లాడుతూ దుబ్బాక నర్సింహారెడ్డి ఆశీస్సులతో ఈ గ్రామంలో ప్రచారం కి విచ్చేసిన సందర్భంలో ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ మండలంలోనే నేరడ గ్రామం అత్యధికంగా మైజారిటి ఇవ్వండి గెలిచాక ఈ మెదటగా అభివృద్ధి పనులకు ఈ గ్రామం నుండి మొదలు పెడతానని తెలిపారు.ఈకార్యక్రమంలో దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, మిర్యాల నరేష్, ఉపసర్పంచ్ వడ్డెగోని నరసింహ, కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనరసింహ, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్, బట్టు ఐలేష్, ఆవుల యాదయ్య, ఏర్పుల పరమేష్, బెల్లి సైదులు, కౌన్సిలర్ రెమిడాల లింగస్వామి, శిరబోయిన కృష్ణయ్య, దుబ్బాక నవీన్ రెడ్డి, శ్రీనాథ్,ఎడ్లమహాలింగం,జిట్ట చిన్న స్వామి,పాలశివ, జిట్ట బిక్షం తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్క నోటిలో అప్పుడే పుట్టిన పసికందు

నవతెలంగాణ -భువనగిరి



అప్పుడే పుట్టిన ఓ పసికందును అర్ధరాత్రి వీధి కుక్క నోట కరుచుకొని వెళ్తుండగా స్థానికులు పాపను రక్షించడానికి చేసిన ప్రయత్నం విఫలమైన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి భువనగిరి పట్టణంలోని ఆర్‌బినగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం అర్ధరాత్రి సుమారు 11గంటల ప్రాంతంలో ఆర్ బి నగర్ నుండి పక్కనే ఉన్న హోటల్ వైపుకు ఓ వీధి కుక్క, అప్పుడే పుట్టిన నవజాత శిశువును నోట కరచుకొని వెళుతుండగా, స్థానికులు గమనించి పాపను రక్షించడానికి ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే పాప మృతి చెందడంతో సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. పోలీసులు మృతి చెందిన శిశువును జిల్లా ఆసుపత్రిలో మార్చురీ లో భద్రపరిచారు. శిశువును కుక్క ఎక్కడి నుండి తీసుకువచ్చింది, ఆసుపత్రి నుండా లేక ఎవరైనా శిశువును తీసుకువచ్చి పడవేసారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఏదేమైనా ఇలాంటి సంఘటనలు జరగడం జిల్లా కేంద్రంలో పరిపాటిగా మారిపోయింది. గత ఆగష్టు 5న జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ భవనం ముందు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో శిశువును కుక్కలు తిన్న సంఘటన మరవకముందే మరో సంఘటన చోటు చేసుకోవడం విచారకరమని పట్టణ ప్రజలు అంటున్నారు. జిల్లాలో మూడు నెలల వ్యవధిలోనే రెండు సంఘటనలు జరగడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా వైద్యాధికారి(డి.ఎం హెచ్ ఓ), జిల్లా బాలల సంరక్షణ అధికారి(డి. సి. పి ఓ), జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి(డి. డబ్ల్యూ ఓ), బాలల పరిరక్షణ కమిటీ(సి. డబ్ల్యూ.సి), జిల్లా పోలీసు యంత్రాంగాలు పిల్లల కోసం పనిచేస్తున్నా ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం చాలా విచారకరం అని ప్రజా సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి : కొడారి వెంకటేశ్

జిల్లాలో బాలల పరిరక్షణ,బాలల హక్కులు కాపాడటం కోసం ప్రత్యేక ప్రణాళికలు లేకపోవడం విచారకరమని పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్ అన్నారు. జిల్లా లో అనేక బాల్య వివాహాలు జరుగుతున్నా, బడి ఈడు పిల్లలు బాలలు బడి మానివేసి బాల కార్మికులుగా పని చేస్తున్నా, బిక్షాటన చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ఆయన ఆరోపించారు. జిల్లా వైద్యాధికారులు ప్రైవేటు ఆసుపత్రి పై పర్యవేక్షణ కొరవడిందని ఆయన ఆరోపించారు. ఆగష్టు లో జరిగిన సంఘటన బాధ్యులను గుర్తించడంలో పోలిసులు విఫలమయ్యారని ఆయన అన్నారు. ఆగష్టు సంఘటన బాధ్యులను పట్టుకొని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే అక్టోబర్ లో ఈ సంఘటన జరిగేది కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నేరస్తులను గుర్తించి, వారిని చట్ట ప్రకారం శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



పెద్దఅడిశర్లపల్లి : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని చిలుకమర్రి,సూరేపల్లి గ్రామాల్లో పలు కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరబోయిన యల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో ఒక్కసారి అధికారంలోకి రావాలన్నారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలు నచ్చడంతో మేమంతా కాంగ్రెస్‌లో చేరుతున్నామని తెలిపారు.పార్టీలో చేరిన వారిలో దూదిపాల రాజేందర్‌రెడ్డి,నీలం శ్రీనివాస్‌యాదవ్,శ్రీనివాస్‌రెడ్డి,ఇరిగి నాగార్జున,దామోదర్‌రెడ్డి, మహేష్,దనుంజయ్‌రెడ్డి, మాధవరెడ్డి,స్థానిక సర్పంచ్ కేతావత్ విజయలక్ష్మీ,జెడ్పీటీసీ ఎ.శోభారాణి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గోవర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి,వడ్లపల్లి చంద్రారెడ్డి, ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

- ఆలస్యంగా వెలుగులోకి..
- ఫోన్ చేసి ఉద్యోగం ఇస్తామని చెప్పి సైబర్ నేరగాళ్ల ఆఫర్
- ఫ్రెండ్ దగ్గర అప్పు చేసి రూ.28 వేలు కట్టి మోసపోయిన వైనం

నవతెలంగాణ-చింతలపాలెం



పురుగుల మందు తాగి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కొత్తగూడెంలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని కొత్తగూడెంకు చెందిన కర్లపూడి మౌనిక (22) కోదాడ అనురాగ్ కాలేజీలో బీటెక్ నాల్గో సంవత్సరం చదువుతోంది. గుర్తు తెలియని వ్యక్తులు మేము ఇన్ఫోసిస్ నుంచి కాల్ చేస్తున్నాం.. మీకు ఉద్యోగం కావాలంటే రూ. 28000 చెల్లించాలని మౌనికకు ఫేక్‌కాల్ చేశారు. దీంతో ఆమె తన స్నేహితులకు చెప్పడంతో వారు ఆ డబ్బులు చెల్లించారు. రెండు రోజుల తర్వాత డబ్బులు ఇవ్వాలని తోటి స్నేహితురాలు నిహారిక మౌనికను వేధింపులకు గురి చేసింది.దీంతో మౌనిక రూ. 15000 తిరిగి ఇచ్చింది. మిగిలిన డబ్బులు కూడా ఇవ్వాలని వేధించడంతో కళాశాలలోని హెచ్‌ఓడీతో జరిగిన విషయం చెప్పడంతో మౌనికను మందలించారు.ఆ తర్వాత కుటుంబ సభ్యులకు చెప్పగానే ఆ డబ్బులు ఇస్తామని వారికి సర్ది చెప్పారు. అయినా.. మౌనిక మానసిక వేదనకు గురై తన ఇంటి వద్ద క్రిమీసంహారక మందు తాగి గురువారం ఆత్మహ త్యకు పాల్పడింది.మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఎలక్షన్ టాక్
ఆదివారం | అక్టోబర్ 22,2023 | www.navatelangana.com

ఉమ్మడి జిల్లాలో 15 మంది పోటీకి అనర్హులు

- జాబితాలో ప్రకటించిన ఎన్నికల కమిషన్

నవతెలంగాణ -మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 15 మందిని ఎన్నికలు పోటీ చేసేందుకు అనర్హులగా ఎన్నికల కమిషన్ ప్రకటించింది దేశవ్యాప్తంగా అనర్హుల జాబితాను ప్రకటించగా అందులో తెలంగాణ లోని ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి 15 మంది ఉన్నారు. ఎస్టి రిజర్వ్ అయిన దేవరకొండ నియోజకవర్గం లో లక్ష్మణ్ నాయక్ రమావత్, కత్రావత్ వెంకటేష్, బోజ్యా నాయక్ రమావత్, కోస్ రెడ్డి పోచయ్య పాండు రమావత్, నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి రతన్ కుమార్ గంటే కాపు, మిర్యాలగూడ నియోజకవర్గం నుండి గరికపాటి రాధాకృష్ణ, కొండావత్ నాగ నాయక్, దనవత్ లాలు నాయక్, నల్గొండ నియోజకవర్గంలో నుండి గులాం సుభాని, కొండ గణేష్, ఎస్కే ఇబ్రహీం, కడియం కృపాకర్, నకిరేకల్ నియోజవర్గం నుండి వంటిపాక స్వరూప రాణి, కాసర్ల లింగయ్య, ఆలేరు నియోజకవర్గం నుండి రఘు ఆనంద్ ఉన్నారు. జులై 14, 2021న వీరిని అన్హారులుగా గుర్తించారు జులై 14, 2024 వరకు వీరి అనర్హత వేటు వేటుకొనసాగు తుంది.

జయవీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గిరిజన పాదయాత్రతో అశేష ప్రజాభిమానం పొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి గెలుపు ఖాయమని నందికొండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. నందికొండ మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్‌రావు ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ఓర్సు నరసింహారావు, టి వెంకటేశ్వర్లు, కార్యకర్తలతో కలిసి శనివారం విలేకర్లతో మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి చేసిన సేవలను ప్రజలు మరువలేరన్నారు.ఇటీవల కాంగ్రెస్‌లో భారీగా జరుగుతున్న చేరికలే దీనికి నిదర్శమన్నారు.జానారెడ్డి చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో ఇప్పటికీ కనబడుతుందన్నారు.తండ్రి బాటలో నడిచే తనయుడు ఎమ్మెల్యే అభ్యర్థి జయవీర్‌రెడ్డికి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అభివృద్ధి పనుల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేసిందే తప్ప నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టోకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో జయవీర్‌రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో దేరంగుల కృష్ణ, నారాయణ మల్లకాంతం, సీతయ్య, రాము,మునీందర్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి



- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ - భువనగిరి

ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ,బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని మాజీ ఎమ్మెల్సీ ,సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు గారు పిలుపునిచ్చారు . శనివారం యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని సుందరయ్య భవన్లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన పదేండ్ల కాలంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు .పాత హామీలకే గతి లేదు గాని కొత్త హామీలు ఇవ్వడంలో అర్థం లేదన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు ఊరుకోడి ఇంటికో ఈకలాగా ఉన్నాయన్నారు. ఉద్యోగాల నియామకల్లో పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. ప్రజలపై పన్నుల రూపంలో వసూలు చేసిన ధనాన్ని సంక్షేమ పథకాల పేరిట తమ సొంత కార్యకర్తలకు ప్రజాధనాన్ని లోటి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలవేళ అమలకు నోచుకుని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద చర్యలకు పాల్పడుతూ మేధావులను, జర్నలిస్టులను, హక్కుల కార్యకర్తలను అంతం చేస్తున్నారన్నారు. దేశంలో ఉన్న సంపద మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో లాభాలలో ఉన్న ఎల్ఐసి ,రైల్వే, పోస్టల్ ,విమానయానం, విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అంబానీ, ఆదానిలకు కట్టబెడుతుందని విమర్శించారు. దేశంలో బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అనేక భారాలు మోపారని అన్నారు ఇలాంటి పార్టీలను జరగబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో వామపక్ష ,ప్రజాతంత్ర ,అభ్యుదయవాదులను గెలిపించే చట్టసభల్లోకి పంపించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ ,కల్లూరు మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి ,దయ్యాల నరసింహ, మాయ కృష్ణ , బొల్లు యాదగిరి ,మద్దెల రాజయ్య ,ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి బబ్బూరి పోశెట్టి ,బొడ్డుపల్లి వెంకటేష్, గుంటూర్ శ్రీనివాసచారి, గుండు వెంకట నర్సు, గంగాదేవి సైదులు, బండారు నరసింహ, దూడ యాదిరెడ్డి మద్దెపురం రాజు, బోలగాని జయరాములు, అవ్వరు రామేశ్వరి, గడ్డం వెంకటేష్, ఎంఎ ఇక్బాల్ పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి

- పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపు

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర,లౌకిక శక్తులను, గెలిపించాలని అవకాశవాద, అవినీతికర, మతోన్మాద పార్టీలను ఓడించేందుకు కార్యకర్తలు సిద్ధంగాఉండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మిర్యాలగూడ మండలం గూడూరు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని పార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఈ తొమ్మిదేండ్ల కాలంలో నెరవేర్చలేదని సబ్బండవర్గాల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.ఆ పార్టీలను ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ప్రజావ్యతిరేక పాలకులకు బుద్ధి చెప్పాలంటే కలిసివచ్చే అన్ని రకాల రాజకీయ పార్టీలను కలుపుకొని ఎన్నికల్లో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ ప్రభుత్వం రుణమాఫీ చేయడంలో విఫలమై,రైతులను మోసం చేసిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఎన్నికల ముందు హడావుడిగా గృహలక్ష్మి పేరుతో కొద్దోగొప్పో ఇళ్లు ప్రకటించి చేతులు దులుపుకున్నాద న్నారు.వాటిలో రాజకీయ జోక్యం ఉండడంతో అర్హులైన అందలేదన్నారు.నిజమైన పథకాలు అర్హులకు ఇవ్వకుండా పార్టీ కండువా కప్పుకున్న వారికి పథకాలు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగాల కల్పన విషయంలోనూ నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిన ఈ ప్రభుత్వానికి యువత తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని గత ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఈ ప్రభుత్వానికి గ్రామాలకు వచ్చినపుడు నిరుద్యోగ భృతి ఎక్కడ అని నిలదీయాలని పిలుపునిచ్చారు. మరో మోసపూరిత మేనిఫెస్టోలతో ముందుకు వస్తున్న ఈ పాలకులకు ఓడించి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గిరిజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధీరావత్ రవినాయక్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నూకల జగదీశ్‌చంద్ర, మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిల్లుట్ల సైదులు, మండల కమిటీ సభ్యులు బొగ్గారపు శ్రీనివాస్, మంగ, మాజీ ఎంపీటీసీ మట్టమ్మ, మాజీ సర్పంచ్ లక్ష్మీ, శాఖ కార్యదర్శులు సత్యనారాయణ, లింగయ్య శ్రీను, రామాచారి,బాలాజీ,కృష్ణయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు విధిగా నమోదు చేయాలి

- ఒకరు తీసుకున్న వాహనాన్ని మరో అభ్యర్థి ఉపయోగించరాదు
- ప్రలోభ పెట్టే కానుకల కట్టడికై చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఆర్వి.కర్ణన్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం, వీఎస్టీ, వీవీటీ సభ్యులతో సమావేశం నిర్వహించి వారి విధులపై శిక్షణ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మును గోడ్, నాగార్జున సాగర్, నకిరేకల్ శాసన సభ నియోజకవర్గాకు జరగనున్న ఎన్నికలలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద యోగ్యం కాని ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వీఎస్టి, వివిటి లు నమోదు చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందించడం జరుగుతుందని, అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలన్నారు. కరపత్రాలు, పోస్టర్ లు, ఫ్లెక్స్ లు ముద్రించినపడు ప్రింటర్, ప్రచురణకర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిధ్య చట్టం1951 ప్రకారం నిబంధనలు పాటించాలని అన్నారు.ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ ఆండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రకటనలు డిఏవిపి, డిఐపిఆర్ రేట్ ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి ఆర్.కిరణ్ కుమార్, జడ్పి. సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఇన్నాళ్లకు వచ్చినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- బిఆర్ఎస్ నాయకులకు గౌరవించే సంస్కృతి లేదు
- ఏంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి శనివారం తన ప్రచారాన్ని ప్రారంభించారు.నల్గొండ పట్టణంలోని వీటీ కాలనీలో గల రేణుక ఎల్లమ్మ గుడిలో, అదేవిధంగా కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీటీ కాలనీలో నల్గొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ ను కలిసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గడియారం చౌరాస్తాలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. భువనగిరి ఎంపీగా ఉన్న తనకు నాలుగున్నర సంవత్సరాల తర్వాత నియోజకవర్గానికి వస్తే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.ఎంపీగా ఉన్నప్పటికీ నియోజకవర్గ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించానాని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి పెరిగిపోయిందని, బీఆర్ఎస్ నాయకులకు గౌరవించే సంస్కృతి లేదన్నారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే వైఖరి నచ్చకనే వచ్చారని పేర్కొన్నారు.పార్టీ మారిన కార్యకర్తలపై అబాండాలు వేస్తే సహించేది లేదన్నారు. టీడీపీ నుండి బీఆర్ఎస్‌కు వచ్చినప్పుడు నువ్వు కూడా అమ్ముడు పోయావా? కేసీఆర్ 13 మంది ఎమ్మెల్యేలను కొన్నారా అని ప్రశ్నించారు. ఈ ఐదేండ్లలో నియోజకవర్గంలోని గ్రామాల్లో ఒక్క రోడ్డు కూడా వేయలేదని, కనీసం రోడ్లకు పడిన గుంతలు కూడా పూడ్చలేదని ఆరోపించారు. బ్రాహ్మణ వెల్లంల ఎందుకు పూర్తి చేయలేదు. నల్గొండను ఎందుకు దత్తత తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఎవరైనా ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములపై తొలి సంతకం పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు....

నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్‌లో తలనొప్పిగా మారనున్న వర్గపోరు

- దళితబంధు,గృహలక్ష్మి,బీసీబంధు పథకాలు వర్గపోరుకు కారణమా?
- అన్నారం గ్రామంలో రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ
- బాహాబాహీకి దిగిన రెండు వర్గాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు బీఆర్ఎస్ ఎదురులేని పార్టీగా ప్రచార పర్వంలో దూసుకుపోతుంది.కాగా గ్రామాల్లో నివురు గప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి ఇప్పుడిప్పుడే బయటపడుతుంది.తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో శనివారం బూత్‌స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించడానికి వెళ్లిన మండల పార్టీ అధ్యక్షునికి ఆ పార్టీలోని ఒక వర్గం నుండి నిరసన ఎదురైంది.అదే గ్రామానికి చెందిన రైతు సమితి మండలకోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్‌ను, మండలఅధ్యక్షుడు తాటికొండ సీతయ్యను తమ గ్రామంలో సమావేశం నిర్వహించడానికి మీరెవరని, మొదటి నుండి పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుండా మధ్యలో వచ్చిన వారికి ఎలా ఇస్తారని నిలదీశారు.ఒక దశలో ఘర్షణ తీవ్రరూపందాల్చి కొట్టుకునేంతవరకు వెళ్ళింది.తమ గ్రామంలో మీరు గ్రామ శాఖ సమావేశం నిర్వహించేది లేదని తెగేసి చెప్పారు.ఏడాదికాలంగా అన్నారం గ్రామంలో పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది .పలుమార్లు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని భావించిన ఒక వర్గం వారు ఎన్నికల సమయం రావడంతో సమావేశం నిర్వహణకు వచ్చిన వారిని తీవ్ర పదజాలంతో నిరసన తెలిపారు. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ తీవ్ర రూపం దాల్చింది.ఇదే తరహాలో మరికొన్ని గ్రామాల్లో సైతం రెండు వర్గాలుగా చీలిపోయి ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు గ్రామ కమిటీ సమావేశాల సందర్భంగా ఘర్షణలకు దిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. రెండు ,మూడు రోజుల కింద కరివిరాల గ్రామంలో సైతం గ్రామంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించడానికి వెళ్లిన మండల ప్రధాన కార్యదర్శి, వైస్ఎంపీపీలకు గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చేదు అనుభవాన్ని మిగిల్చింది.సమావేశం నిర్వహించకుండానే వారు వెనుదిరిగారు.ఎన్నికల సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్‌లో అంతర్గతంగా ఉన్న వర్గపోరు బహిర్గతం కావడంతో అధిష్టానం ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో లేక ఇరువర్గాలను శాంతింపజేసి సమన్వయం కుదురుస్తుందో వేచి చూడాల్సిందే.



అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 28, 27, 26, వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 28వ వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, 27 వార్డు కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, 26 వ వార్డ్ ఇంచార్జ్ జమాల్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి ఆశీర్వదించి గెలిపించండి

- ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి



సీఎంకేసీఆర్ సహకారంతో తాను మూడోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచానని, తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం తిరుమలగిరి మండల పరిధిలోని మామిడాల, కోక్యాతండా, చింతలకుంట తండా గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాంన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాను ప్రజలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించానన్నారు.ఒకనాడు కక్షలు,రక్తపుటేర్లతో అట్టుడికిన తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హత్యా రాజకీయాలకు స్వస్తిపలికి ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించేలా తాను కృషి చేశారని చెప్పారు. గతంలో సాగు, తాగునీటి కోసం ఎంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రజానీకానికి వారి బాధలు చూడలేక ముఖ్యమంత్రితో ఒప్పించి తుంగతుర్తి ప్రాంతానికి కాళేశ్వరం జలాలను రప్పించానని చెప్పారు. కాళేశ్వరం, పాలేరు మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్యలు పరిష్కరించానని చెప్పారు.కోక్యాతండాలో రూ.90 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు.తనను మూడోసారి ఆశీర్వదించి గెలిపిస్తే ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తానని చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు గిరిజనులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా మామిడాల ఎక్స్‌రోడ్‌లో ఆంజనేయ స్వామి దేవాలయం దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్,ఎంపీటీసీ పొన్న సమత వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు కందుకూరి లక్ష్మయ్య, తెడ్డు భాస్కర్, బత్తుల శ్రీనివాస్,బానోత్ యాకుబ్‌నాయక్, ఎండి షకీల్, కందుకూరి బాబు, సంకేపల్లి నరోత్తంరెడ్డి, మోడెపు సురేందర్,వట్టే కృష్ణ, సోమయ్య సర్పంచులు బెడిదే కర్నాకర్, జాతోత్ రవి, ఆకుల వీరయ్య, పాక రేణుక వెంకన్న,లకావత్ శ్రీనుతో పలువురు పాల్గొన్నారు.



బహుజనులకు భరోసా బీఎస్పీ మేనిఫెస్టో

- నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిని మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

పది ప్రధాన హామీలతో బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో విడుదల చేసిన మ్యానిఫెస్టో రాష్ట్రంలో బహుజనులకు భరోసా కల్పించే అసలైన మేనిఫెస్టో అని నకిరేకల్ బి ఎస్ పి ఎమ్మెల్యే అభ్యర్థిని మేడి ప్రియదర్శిని అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండలం చిప్పలపల్లి, తిరుమలగిరి,, జువ్విగూడెం, చిన్న కపర్తి, అవులోనిబావి గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో భాగంగా గడప గడపకు తిగుతూ ఏనుగు గుర్తుకు ఓట్ వేయాలని కోరారు . అనంతరం ఆమె మాట్లాడుతూ బీఎస్పీ మ్యానిఫెస్టోలో అందరికీ విద్య వైద్యం, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం,పేదలకు భూమి హక్కు, చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి పేరిట మహిళలకు వరాలు, ఇంటి హక్కు మొదలైన వాటికి పెద్దపీట వేసింది. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా రూపొందించిందన్నారు. ఈసారి నకిరేకల్ నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, మహేష్, యోగి, ఉదయ్, మల్లేష్, వినయ్, మల్లికార్జున్ బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే గరిబోల్లకు లాభం

నవతెలంగాణ-చింతపల్లి

కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే గరిబోల్లకు లాభమని దేవరకొండ శాసన సభ్యుల రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం చింతపల్లి మండలం మాల్‌కు చెందిన 100మంది ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఆయన గులాబీ కండువాలను కప్పి సాదరంగా తమ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీలో ఎన్నికలలో బీఆర్ఎస్ భారీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు.ప్రతికార్యకర్తా కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మొద్దన్నారు.ఎన్నికల తర్వాత ఆసరా పెన్షన్ రూ. 5 వేలకు పెంపు, రూ.400 లకే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, రేషన్ సన్నబియ్యం, రైతుబంధు రూ.16 వేలకు పెంపు ఇలాంటివి ఎన్నో పథకాలు సీఎం కేసీఆర్ సామాన్యుడి కోసం తీసుకొస్తారన్నారు. బీఆర్ఎస్‌లో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని పేర్కొన్నారు.సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ ఉందన్నారు.తమపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు మండలఅధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, యసాని రాజవర్ధన్‌రెడ్డి,కొండూరి శ్రీనివాస్,అండేకర్ అశోక్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మూకుమ్మడిగా రాజీనామా



నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యే వైరి వర్గం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు.శనివారం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు, మాజీ డీసీసీబీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, మహబూబ్ జానీ, అల్తాఫ్ హుస్సేన్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు.అధికార పార్టీ ఎమ్మెల్యే తీరుతో విసుగు చెంది రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2018 లో జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు నియోజక అభ్యర్థిగా ఎమ్మెల్యే బొల్లం విజయం కోసం అందరం సమిష్టిగా కృషి చేశామని, గెలిచిన నాటినుండి పార్టీలో తమకు ప్రాధాన్యం లేకుండా చేసి అతనికి వ్యతిరేకంగా చేసిన వారిని చేరదీసి పదవులిచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మెన్, మార్కెట్ కమిటీ చైర్మెన్,ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు సింగిల్ విండో చైర్మెన్లను వారి విధులు వారిని చేసుకోనివ్వకుండా అడుగడుగునా అడ్డుపడుతూ ప్రజా ప్రతినిధులను అవమానపరిచారన్నారు. అధిష్టానం దృష్టికి కోదాడ అభ్యర్థిని మార్చాలంటూ ఎన్నిసార్లు తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు తెలిపారు.రాజీనామా చేసిన వారిలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు, మాజీ డీసీసీబీ చైర్మెన్ ముత్తవరపుపాండురంగారావు, మహబూబ్ జానీ, అల్తాఫ్‌హుస్సేన్,మోతె ఎంపీపీ ఆశ,అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,నడిగూడెం జెడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు,అనంతగిరి జెడ్పీటీసీ ఉమా, శ్రీనివాస్ రెడ్డి,నలజాల శ్రీనివాసరావు ఎర్రారం పీఏసీఎస్ చైర్మెన్ కౌన్సిలర్ గుండెపునేని నాగేశ్వరరావు,పుల్లూరి.అచ్చయ్య, లింగారెడ్డి, సత్యనారాయణ,దండా వీరభద్రం,అంబడీకర్ర శ్రీనివాసరావు,కనగాల నర్సింహారావు ఉన్నారు.

స్ట్రాంగ్ రూముకు చేరుకున్న ఈవీఎంలు

- కట్టుదిట్ట భద్రత

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ 88 అసెంబ్లీ ఎన్నికలకు ఈవీఎంలు,వీవీప్యాట్లు శనివారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకున్నాయి.368 వీవీ ప్యాట్లు, 328 సీయూ,బీయూ ప్యాట్లు చేరుకున్నాయని రిటర్నింగ్ అధికారి చెన్నయ్య తెలిపారు. పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు అదనంగా 15 సెట్లు వచ్చాయని చెప్పారు. హాయ్ రాజకీయ పార్టీల సమక్షంలో కట్టుదిట్టమైన కేంద్రబలగాల బందోబస్తు నిర్వహిస్తు, స్ట్రాంగ్ రూములో భద్రపరిచినట్లు తెలిపారు. తెలిపారు. ఈవీఎం మిషన్లు పోలింగ్‌కు సిద్ధమైన రోజు పోటీ చేసే అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో సీజ్ తొలగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు హరిబాబు, జమీరుద్దీన్, సీఐ రాఘవేందర్,డీఐ బాలాజీనాయక్, ఎలక్షన్ డీటీ కల్పన, ఆర్ఐ శ్యాంసుందర్, సత్యనారాయణ, హాజీ తదితరులు పాల్గొన్నారు.





'బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం సాధ్యమవుతుందని, గారడీ చేసే మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్ అన్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం మండలపరిధిలోని దేవునిగుట్టతండా గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రవేశపెట్టామన్నారు.గతంలో కంటే ఊహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అధికారమివ్వాలని కోరారు.దళిత బంధు, గృహలక్ష్మి, బీసీబంధు పథకాలకు అర్హులను ఎంపిక చేసే సిద్ధంగా ఉన్నప్పటికీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆగిపోయాయన్నారు.ఎన్నికల అనంతరం ప్రతి సంక్షేమ పథకం కొనసాగుతుందని తెలిపారు.తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈనెల 29న తిరుమలగిరిలో జరిగే సమర శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుగులోత్ ఈరోజీ, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, ఎల్లబోయిన భిక్షం, పార్టీ కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో షమీ పూజ

నవతెలంగాణ-దేవరకొండ

ఎన్నికల కోడ్ ఉన్నందున సోమవారం నిర్వహించే దసరా షమీ పూజ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్టు దసరా ఉత్సవ కమిటీ శనివారం తెలిపారు. గతంలో ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో దసరా ఉత్సవ కమిటీ వారిచే నిర్వహించే జమ్మి మరియు రావణ సంహరణ కార్యక్రమానికి అనుమతించకపోవడం వల్ల జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



కాంగ్రెస్ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా కొట్లాడాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ భూతుస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.నీళ్లు,నిధులు, నియామకాల కోసం మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు దొరల పాలనలో బందీగా మారిపోయిందన్నారు.దీనిని తరిమికొట్టే సమయం ఆసన్నమైందన్నారు.బీఆర్ఎస్‌ను బొంద పెట్టి కాంగ్రెస్ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా కొట్లాడాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం ఎందరో యువకులు బలిదానాలు చేసుకున్నారన్నారు.కేసీఆర్ చెప్పిన్న ఈ బంగారు తెలంగాణలో విద్యార్థులు నేడు చాలామంది యువకులు పట్నంలో కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ నేడు ఉద్యోగ నోటిఫికేషన్లు రాక వచ్చిన నోటిఫికేషన్లు రద్దవ్వడంతో మళ్లీ బలిదానాలు చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కర్ణాటకలో ఏ విధంగానైతే ఆరు గ్యారెంటీలను అమలు చేశారో అదేవిధంగా తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యుగంధర్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు పొన్నాల సృజన్, కాంగ్రెస్ మండల కార్య నిర్వాహక అధ్యక్షులు జమ్మిలాల్ పాల్గొన్నారు.



ప్రచారంలో నేను సైతం..

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని మామిడాల, కొత్యానాయక్‌తండా, చింతలకుంటతండాలలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా గ్రామానికి చెందిన వికలాంగురాలు ట్రై సైకిల్ సహాయంతో తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత గాదరి కిశోరన్న గెలుపు కోసం నేను సైతం అంటూ ప్రచారంలో పాల్గొంది.

నేడు దుర్గాహోమం రథోత్సవం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మెన్ శీలా సత్యనారాయణ, అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయి రెడ్డి, ప్రతాపరెడ్డి జిట్టా శేఖర్, వర్కాంతం నర్సిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గం . లకు దుర్గా హోమం 10 గం.లకు రథోత్సవము కన్నుల పండుగ జరగనుందని, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఆలయం వద్ద సాయంత్రం 6 గంటలకు జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

నిరంతర భద్రత చర్యల నడుమ స్ట్రాంగ్ రూములు

నవతెలంగాణ-మిర్యాలగూడ

24/7 నిరంతర సీసీ కెమెరాలు ఆర్మీ సిబ్బంది బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూములకు రక్షణ కల్పించనున్నట్టు మిర్యాలగూడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.చెన్నయ్య తెలిపారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండలో మొదటి రాండమైజేషన్ ప్రక్రియ తర్వాత మిర్యాలగూడకు చేరుకున్న ఈవీఎంలు, వీవీప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పట్టణంలోని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మొత్తం 263 పోలింగ్ కేంద్రాలకు గాను రిజర్వ్ యూనిట్లతో కలిపి 328 సీయూలు, 328 బీయూలు, 368 వీవీప్యాట్లు రాగా వాటిని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచామన్నారు. ఎన్నికల సిబ్బంది ట్రెయినింగ్ కోసం మరో 15 సీయూలు, బీయూలు,వీవీ ప్యాట్లు వచ్చాయన్నారు.వీటిని మరో గదిలో భద్రపరిచామన్నారు.

దుర్గామాతకు పూజలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి గ్రామ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన భవాని మాత మండపాన్ని శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, శంకర్‌గౌడ్, స్వామి, తరుణ్‌రెడ్డి, వెంకటయ్య,చంటి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

బీరాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో గద్దం దయాకర్ నాన్న మల్లయ్య శనివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, కుర్రారం సర్పంచ్ బాలస్వామి, ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు రేకుల పల్లి మల్లారెడ్డి వార్డు మెంబెర్ ఎర్రగుంట సునీల్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపురం వెంకటేశ్వర ఆలయంలో యాదాద్రి అర్చకులు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ఆశ్వీజ మాసం పూర్వాషాడ నక్షత్రం శనివారం పర్వదినాన్ని పునస్కరించుకొని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవ స్థానం అర్చకులు శ్రీమదుంబయ్ శ్రీనాథ చార్యులు సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ



వ ం ం (ం బ య్ ం

అప్పలాచార్యులు శ్రీ స్వామివారికి సహస్రనామార్చన అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మెన్ రాచకొండ స్వామి ,కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ ,బొద్దుల వెంకటేశం ,సామల భాస్కర్ ,వల్లకాటి బాబురావు, బిజ్జాల ఆంజనేయులు చింతపండు శ్రీధర్ రావు ,చేన్న నర్సింగరావు, కటకం శ్రీనివాస్ ,చేన్న బాల సిద్ధులు ,కటకం సంతోష్ చిప్ప సుదర్శన్, వెంగల్ దాస్ నాగేష్, భీమనపల్లి విష్ణు భక్తులు తదితరులు పాల్గొన్నారు ఆలేరు నియోజకవర్గంలో జోరు అందుకున్న బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీల్లో ఎన్నికల ప్రచారం



ఘనంగా పోలీస్అమరవీరుల దినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అమరవీరుల స్మారకదినోత్సవం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ నుండి అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.శ్రీ రామలింగారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేని వన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవీడు ఎస్సై లింగయ్య, నేరేడుచర్ల ఎస్సై పరమేష్ ,గరిడేపల్లి ఎస్సై వెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఎస్సై బాలకృష్ణ,సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.